నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

భద్రాద్రి కొత్తగూడెం

ఆదివారం 10 డిసెంబర్ 2023 | SUNDAY, DECEMBER 10, 2023 | BHADRADRI KOTHAGUDEM | పేజీలు PAGES : 8









# వణికిస్తున్న చలి పులి

- భద్రాద్రి ఏజెన్సీని కప్పేస్తున్న పొగమంచు
- పడిపోతున్న పగటి ఉష్ణోగ్రతలు
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటున్న వైద్యులు

ఏజెన్సీ వాసులను చలి గడగడ వణికిస్తున్నది. వారంక్రితం నుంచి రోజురోజుకూ చలి తీవ్రత పెరుగుతుండడంతో ప్రజలను తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. భద్రాద్రి జిల్లాలో పగటి ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోతున్నాయి. రాత్రివేళ చలికి జనం గజగజలాడుతున్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు, దీర్ఘకాలిక రోగులు చలి ధాటికి తాళలేకపోతున్నారు. ఉదయం 8 గంటలు దాటినా మంచు వీడడం లేదు. ఈక్రమంలో చలి నుంచి రక్షణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. *- భద్రాద్రి కొత్తగూడెం, డిసెంబర్ 9 (నమస్తే తెలంగాణ)*

మరిన్ని పేజీలో..

# ముగ్గురు మంత్రులకు శాఖల కేటాయింపు

- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ఆర్థిక, విద్యుత్ శాఖలు
- తుమ్మలకు వ్యవసాయం, పొంగులేటి శ్రీనివాసరెడ్డికి రెవెన్యూ, సమాచార శాఖలు
- అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేసిన ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు

మరిన్ని పేజీలో..



ప్రమాణస్వీకారం చేస్తున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



బీఆర్ఎస్ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు

ఖమ్మం జిల్లా నుంచి ఎన్నికైన ముగ్గురు ఎమ్మెల్యేలు తుమ్మల నాగేశ్వరరావు, భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈ నెల 6న సీఎం రేవంత్‌రెడ్డి మంత్రివర్గంలో మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన సంగతి తెలిసిందే. శనివారం రాష్ట్ర ప్రభుత్వం వారికి శాఖలను కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కకు ఆర్థిక, విద్యుత్‌శాఖలు, తుమ్మల నాగేశ్వరరావుకు వ్యవసాయం, సహకార, మార్కెటింగ్, చేనేత, జౌళి పరిశ్రమ శాఖలు, పొంగులేటి శ్రీనివాసరెడ్డికి రెవెన్యూ, సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణశాఖలు కేటాయించింది. మంత్రులకు కేటాయించిన శాఖల్లో విద్యుత్‌శాఖ మినహా మిగిలిన అన్ని శాఖలూ జిల్లా మంత్రులు మొదటిసారి బాధ్యతలు నిర్వహిస్తున్నవి కావడం గమనార్హం. అలాగే హైదరాబాద్‌లోని అసెంబ్లీలో ఉభయ జిల్లాల ఎమ్మెల్యేలు తుమ్మల నాగేశ్వరరావు, భట్టివిక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మట్టా రాగమయి, రాందాస్‌నాయక్, తెల్లం వెంకట్రావు, కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు, జారె ఆదినారాయణ, కూనంనేని సాంబశివరావు ప్రమాణ స్వీకారం చేశారు.

– ఖమ్మం, డిసెంబర్ 9 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)

# భద్రాద్రి జడ్పీ చైర్మన్‌గా 'కంచర్ల'



భద్రాద్రి కొత్తగూడెం జడ్పీ చైర్మన్‌గా తొలిసంతకం చేస్తున్న కంచర్ల చంద్రశేఖరరావు

- కోరం కనకయ్య రాజీనామాతో స్థానం ఖాళీ
- వైస్ చైర్మన్‌గా ఉన్న కంచర్లకు చైర్మన్ హోదా
- టేకులపల్లి జడ్పీటీసీ స్థానం కూడా ఖాళీ..

8వ పేజీలో

# ఆధార్ చూపించి ప్రయాణించొచ్చు



ఖమ్మం బస్టాండ్‌లో మహిళా ప్రయాణికురాలికి టికెట్ అందిస్తున్న ఖమ్మం కలెక్టర్ వీపీ గౌతమ్

- జిల్లాలోని విద్యార్థినులు, మహిళలు సద్వినియోగం చేసుకోవాలి
- ఇప్పటికే ఖమ్మం రీజియన్‌లో రోజుకు 50 వేల మంది మహిళల ప్రయాణం
- పథకంతో మహిళా ప్రయాణికుల సంఖ్య మరింత పెరుగుతుంది
- 'మహాలక్ష్మి' పథకం ప్రారంభంలో ఖమ్మం, భద్రాద్రి కలెక్టర్లు

8వ పేజీలో